వెబ్‌సైట్‌లో పదో తరగతి హాల్ టికెట్లు

డిఇఒ వెంకటరమణ

ప్రజాశక్తి - భీమవరం

ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు వెబ్‌సైట్లో అందుబాటులో ఉన్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో లభించనున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ వెబ్ సైట్‌లో వారి పాఠశాల యూజర్ ఐడి, పాస్వర్డ్ ద్వారా హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకొని, ధృవీకరించి పరీక్ష రాసే అభ్యర్థులకు అందజేయాలని పేర్కొన్నారు.

బిల్లు.. జేబుకు చిల్లు..!

- అదనపు ఛార్జీల పేరుతో కరెంటు బిల్లుల మోత
- రూ.500 బిల్లుకు సైతం రూ.200కు పైగా అదనపు ఛార్జీలు
- ఒక్కరోజు బిల్లు ఆలస్యమైతే రూ.100 ఫైన్
- సామాన్య ప్రజానీకం విలవిల
- ఎన్నికల తరుణంలో కరెంటు బిల్లులపై జనంలో తీవ్ర చర్చ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కరెంటు బిల్లుల మోతతో జనం అల్లాడిపోతున్నారు. ప్రతినెలా కరెంటు బిల్లు కట్టాలంటే జనం బెంబేలెత్తిపోతున్నారు. వాడుకున్న కరెంటుకు, వస్తున్న బిల్లుకు సంబంధం లేని పరిస్థితి నెలకొంది. అదనపు ఛార్జీల పేరుతో సామాన్య ప్రజానీకాన్ని నిలువునా దోచేస్తున్నారు. గడువు తేదీకి ఒక్కరోజు బిల్లు చెల్లించడం ఆలస్యమైనా అదనంగా మరో రూ.వంద జరిమానా వేస్తున్న పరిస్థితి ఉంది. దీంతో తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక జనం లబోదిబోమంటున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 12 లక్షలకుపైగా గృహవిద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో అత్యధికం సామాన్య ప్రజానీకం వినియోగిస్తున్నవే. గతంలో రెండు నెలలకోసారి విద్యుత్ బిల్లు వచ్చేది. తర్వాత ప్రతినెలా విద్యుత్ బిల్లు వచ్చేలా మార్పు చేశారు. అధికారంలోకి రాకముందు ప్రజలపై భారాలు మోపబోమని చెప్పడం, వచ్చిన తర్వాత ఇష్టానుసారంగా ఛార్జీలు పెంచేయడం పాలకులకు పరిపాటిగా మారింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అదనపు కరెంటు ఛార్జీల పేరుతో సామాన్య ప్రజానీకాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ట్రూఅప్, ఇతర ఛార్జీల పేరుతో పెద్దఎత్తున ప్రభుత్వం దోపిడీ సాగిస్తోంది. రూ.500 కరెంటు బిల్లుకు సైతం రూ.227 అదనపు ఛార్జీల పేరుతో గుంజుతోంది. ఫిక్సడ్, కస్టమర్, ఇడి ఎఫ్‌పిపిసిఎ, ఎఫ్‌పిపిసిఎ-2 వంటి అదనపు ఛార్జీల కింద ప్రతి బిల్లులోనూ రూ.వందల సొమ్ము అదనంగా వడ్డిస్తోంది. ఇదేమని అడిగినా సమాధానం చెప్పేవారే లేకుండాపోయారు. ఒకేఒక ఫ్యాన్, విద్యుత్ బిల్లు ఉన్న కుటుంబానికి సైతం రూ.700కుపైగా బిల్లు వస్తోంది. గతంలో రూ.300 నుంచి రూ.500 వచ్చే కరెంటు బిల్లులు అదనపు ఛార్జీల భారంతో దాదాపు రూ.వెయ్యికి చేరాయి. జిల్లాలో 80 శాతానికిపైగా ప్రజానీకం వ్యవసాయ పనులే జీవనాధారంగా జీవిస్తున్నారు. జిల్లాలో వ్యవసాయ కార్మికులు 15 లక్షలకుపైగా ఉన్నారు. చిరువ్యాపారులు, చిరుద్యోగులు, చిన్నాచితకా పనులు చేసుకునే కార్మికులు లక్షల సంఖ్యలో ఉన్నారు. ఇలాంటి వారంతా నెలంతా కష్టపడినా రూ.ఆరేడు వేలు ఆదాయం రాని పరిస్థితి ఉంది. ఆక్వా, స్పిన్నింగ్ మిల్లులతోపాటు ఇతర పరిశ్రమల్లో పనులకు వెళ్తున్న మహిళలకు రూ.200 నుంచి రూ.250 కూలి ఇవ్వడమే గగనంగా మారింది. రోజుకు పది గంటలు పని చేయించుకుంటే గంటకు రూ.25 కూడా ఇవ్వని దుస్థితి కొనసాగుతోంది. ఇలాంటి నిరుపేద కుటుంబాలు ప్రతినెలా రూ.500 నుంచి రూ.వెయ్యి కరెంటు బిల్లు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కరెంటు రీడింగ్ తీసే సిబ్బంది వస్తే చాలు ప్రతిఒక్కరూ ముందుగా అడిగేది ఈ నెల బిల్లు ఎంత వచ్చిందనే. గడిచిన ఏడాదిన్నర కాలంగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. సంక్షేమ పథకాల పేరుతో పేదలకు న్యాయం చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. మరోపక్క విద్యుత్ ఛార్జీలతోపాటు ఇతర ఛార్జీల పేరుతో ఆ సొమ్మును లాగేసుకుంటున్న పరిస్థితి కన్పిస్తోంది.

వేసవిలో మరింత భారం

వేసవికాలం ప్రారంభమైంది. ఎండల తీవ్రత పెరుగుతోంది. ఇక నుంచి ఫ్యాన్ లేకుండా ఉండలేని పరిస్థితి ఉండనుంది. దీంతో ఇక నుంచి కరెంటు వాడకం పెరిగే అవకాశం ఉంది. దీంతో కరెంటు బిల్లుల గురించి సామాన్య ప్రజానీకం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కరెంటు ఛార్జీలు తగ్గించేలా, 200 యూనిట్ల కరెంటు వినియోగం వరకూ ఉచితంగా కల్పించాలని సామాన్య ప్రజానీకం రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణలో ఇప్పటికే 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పథకం అమలవుతోంది. మన రాష్ట్రంలోనూ ఆ విధంగా అమలు చేయాలనే చర్చ జనాల్లో సాగుతోంది.

NAME S LOKARANJAN
ADDR S/O NARAYANARAOLOC 5..
CAT :1 PH :1
SCAT : LT Domestic - Domestic
CONTRACTED LOAD 1.935KW
CONNECTED LOAD 1.935KW
MNo 727657 MF:1.0

READING		MONTH	STS
PRES KWH	20950	03-03-2024	1
PREV KWH	20810	02-02-2024	1
AVG UNITS			133
BILLED UNITS			140
RMD			1.08KVA

ENERGY CHRG	507.00
FIXED CHRG	20.00
CUST CHRG	50.00
ED	8.40
SURCHARGES	0.00
ED INT	0.02
TRUEUP CHRG	0.00
FPPCA CHRG	104.00
FPPCA2 CHRG	45.00
SHORTFALL	0.00
ACD SURCHRG	0.00
FAN INSTAL	0.00
ADJ AMOUNT	0.00
LOSS/GAIN	-0.42
BILL AMOUNT	734.00
GOVT SUBSIDY	0.00
BILL AFT SUB	734.00
ISD-TDS :	0.00
ARREARS	
BEF 01/04/23	0.00
AFT 01/04/23	0.00
NET BILL	734.00
DUE DATE	17-03-2024
DISC DATE	02-04-2024

రూ.507 బిల్లుకు రూ..227 అదనపుఛార్జీలు వేసిన విద్యుత్ బిల్లు

నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి - భీమవరం

స్పందనలో వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో అధికారులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలలా ప్రజల నుంచి వచ్చిన 228 వినతులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలు అడిగి తెలుసుకుని, అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందనలో స్వీకరించిన అర్జీల పరిష్కారంపై తీసుకున్న చర్యలు అర్జీదారుల్లో సంతృప్తి పెరిగేలా ఉండాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీలు పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమం ఉదయం 10 గంటలకే ప్రారంభమవుతుందని, జిల్లాలో వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి, ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, ట్రెయినీ డిప్యూటీ కలెక్టరు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ కానాల సంగీత్ మధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్.అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ సుమిత్ కుమార్

ఇంటర్ పరీక్షలకు 18,107 మంది హాజరు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఇంటర్ పరీక్షలు మూడో రోజు సోమవారం యథావిధిగా కొనసాగాయి. జిల్లా వ్యాప్తంగా జనరల్ విద్యార్థులు 16,800 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 16,341 మంది హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1,973 మందికి గాను 1,766 మంది హాజరయ్యారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 18,773 విద్యార్థులకు గాను 18,107 మంది హాజరయ్యారు. సుమారు 666 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 96 శాతం విద్యార్థుల హాజరు నమోదైంది. 50 పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగాయి.

వైసిపి నేతలు పెన్షన్లు పంచడం దారుణం

మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఒలను సస్పెండ్ చేయాలి - కలెక్టర్‌కు ఎంఎల్ఎ రామానాయుడు ఫిర్యాదు

ప్రజాశక్తి - భీమవరం

ప్రభుత్వం ప్రతినెలా అందిస్తున్న పెన్షన్ సొమ్మును ఈ నెల వైసిపి నాయకులు లబ్ధిదారులకు పంచడం అత్యంత దారుణమని, రాబోయే ఎన్నికలకు ఓటర్లను ప్రలోభ పెట్టడమే దీనికి నిదర్శనమని పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాలకొల్లు నియోజకవర్గంలో ప్రభుత్వ పెన్షన్ సొమ్మును వైసిపి చేతుల్లో పెట్టిన మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఒను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లో దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనకు దిగుతానని హెచ్చరించారు. భీమవరం కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఎంఎల్ఎ రామానాయుడు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వైసిపి నాయకులు పంపిణీ చేసిన ఫొటోలు, ఆడియో క్లిప్పింగులను కలెక్టర్ సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రామానాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షన్ సొమ్ము వైసిపి నాయకులకు ఇచ్చి ఓటర్లను ప్రలోభ పెట్టడం నేరమన్నారు. పెన్షన్ సొమ్ము వైసిపి నేతలు ఇచ్చి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని చెప్పడం దారుణమని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఇళ్లకు వెళ్లి ఇవ్వాల్సిన పెన్షన్లను వైసిపి కార్యాలయాలు, సత్రాల వద్ద ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. రూ.6.50 కోట్ల పెన్షన్ సొమ్ము పక్కదోవ పడితే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఎంఎల్ఎ వెంట జనసేన, టిడిపి నాయకులు ఉన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు

ప్రజాశక్తి - ఆకివీడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు అన్నారు. మండలంలోని సిద్ధాపురం, గుమ్ములూరు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంక్షేమం అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం నూతనంగా రూ.43 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా సిద్ధాపురం సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గుమ్ములూరులో జగనన్న కాలనీకి సంబంధించి పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పివిఎల్ నరసింహరాజు, జెడ్‌పిటిసి సభ్యులు వేగేశ్న వెంకటరాజు, ఎంపిపి కటారి జయలక్ష్మి, ఆకివీడు పంచాయతీ ఛైర్‌పర్సన్ హైమావతి, ఎఎంసి ఛైర్మన్ షేక్ హసీనా బీబీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు, పివిఎల్

విఒఎలు, యానిమేటర్ల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ వద్ద ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజయకుమారి, నిర్మలాదేవి

ప్రజాశక్తి - భీమవరం

విఒఎలు, యానిమేటర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపి వెలుగు విఒఎలు, యానిమేటర్ల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజయకుమారి, నిర్మలాదేవి డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించి కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత 24 ఏళ్లుగా విఒఎలు గ్రామస్థాయిలో మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ఆర్థిక సహకారానికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. అటువంటి విఒఎల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం తగదన్నారు. విఒఎలను మూడేళ్ల కాలపరిమితి పేరుతో ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. అతి తక్కువ వేతనం రూ.8 వేలు మాత్రమే అందిస్తూ అనేక రకమైన సేవలు చేయించుకోవడం దారుణమన్నారు. కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, రూ.10 లక్షలు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విఒఎల మెర్జ్ ఆపాలని, అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. విఒఎలకు గుర్తింపు కార్డు, యూనిఫామ్ ఇవ్వాలన్నారు. పొదుపు మహిళలకు రూ.20 లక్షలకు సున్నా వడ్డీ వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్.గోవిందమ్మ, ఆర్.విజయకుమారి, శేషారత్నం, పి.లక్ష్మి, హబీబా, కె.రామలక్ష్మి, కళ్యాణి, జ్యోతి, అంగనవాడీ యూనియన్ కార్యదర్శి డి.కళ్యాణి పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న విఒఎలు, నేతలు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జెసి రామ సుందర్ రెడ్డి

ప్రజాశక్తి - ఉండి

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికలపై ఉండి, ఆకివీడు మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి తదితర అధికారులతో జెసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విష్ణు కాలేజీ సీత పాలిటెక్నిక్ కాలేజ్ బిల్డింగ్‌లోని రెండో అంతస్తులో స్ట్రాంగ్ రూమ్, ఉమెన్ ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు ఒకటి, రెండు పార్ట్‌ల్లో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. అభ్యర్థులు వారి ఖర్చులు, నివేదికలను మూడు సార్లు వ్యయ పరిశీలకులకు చూపించాల్సి ఉంటుందన్నారు. ఎక్కడైనా అక్రమంగా నగదు గానీ, వస్తువులు గానీ రవాణా చేస్తున్నా లేదా పంపిణీ చేస్తున్న వెంటనే ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ సిస్టం (ఇఎస్ఎంఎస్) యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. పోలింగ్‌కు మూడు, నాలుగు రోజుల ముందు ఎక్కువగా నేరాలు జరిగే అవకాశం ఉంటుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలు, నిబంధనల పుస్తకాలను బాగా చదువుకోవాలని, సందేహాలుంటే సంబంధిత నోడల్ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఉండి, ఆకువీడు మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న జెసి రామసందర్ రెడ్డి

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సెక్టార్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల సెక్టార్ అధికారులతో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత ప్రభుత్వ ఎన్నికల సంఘం నియమ నిబంధనలను క్షుణ్ణంగా తెలుసుకొని ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. సెక్టార్ అధికారుల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను ఒకటికి, రెండుసార్లు పరిశీలించుకుని సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్లకు చేరుకోడానికి బస్సు రూట్ మార్గాన్ని నిశితంగా పరిశీలించుకోవాలని, అదే మార్గంలో రాకపోకలను కొనసాగించాల్సి ఉంటుందని ఇందులో మార్పునకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కె.చెన్నయ్య, జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి కెసిహెచ్. అప్పారావు, తణుకు పురపాలక సంఘం కమిషనరు బి.వెంకట రమణ, తణుకు తహశీల్దార్ బిఎం.ముక్తేశ్వరరావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ సిహెచ్.దుర్గా ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ సన్యాసిరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సీట్ల విషయంలో వదంతులు నమ్మొద్దు : కొత్తపల్లి

ప్రజాశక్తి - నరసాపురం

సీట్ల విషయంలో అధినేత ప్రకటించే వరకూ సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు నమ్మొద్దని మాజీ మంత్రి, జనసేన నేత కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. సోమవారం రుస్తుంబాదలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల కోసం టిడిపి, జనసేన పొత్తులో భాగంగా రెండో లిస్టు మూడు, నాలుగు రోజుల్లో ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో, ఇతర న్యూస్ ఛానల్‌లో వచ్చే వదంతులు నమ్మొద్దని అన్నారు. పొత్తులో భాగంగా ఇచ్చిన 24 ఎంఎల్ఎ, 3 ఎంపీ సీట్లు గెలిపించు కోవాలన్నారు. ఇప్పటికే సీట్లు ప్రకటించారు అనే వార్తలు నమ్మొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెంరెడ్డి శ్రీను, గుగ్గిలపు మురళి, దాసరి శ్రీను పాల్గొన్నారు.

పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

లంకలకోడేరు పిహెచ్‌సి పరిధిలో దగ్గులూరులో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా డిఎంహెచ్ఒ రెండో రోజు సోమవారం ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లోనూ ఐదు సంవత్సరాల్లోపు పిల్లలుంటే వారిని గుర్తించి చుక్కలు వేయించుకున్నారా లేదా అని అడిగి, వేయించుకోని వారికి చుక్కలు వేయాలని తెలిపారు. అలాగే ఇతర ప్రాంతాల నుండి వచ్చినవారు, సంచార జీవుల పిల్లలను గుర్తించి చుక్కలు వేయాలన్నారు. హైరిస్క్ ఏరియా ఏదైనా ఉంటే అక్కడ ప్రత్యేక సర్వే చేసి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.నవ్యజీవన్, ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు, సూపర్‌వైజర్ ఎస్‌కె.అమలేశ్వర రావు, ఎఎన్ఎం మార్తమ్మ, ఎంఎల్‌హెచ్‌పి.లిఖిత ప్రియ, ఆశాలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై సర్వే చేస్తున్న డిఎంహెచ్ఒ

ఓట్లు అడిగే హక్కు వైసిపి నేతలకు లేదు

ఇంటింటా పాదయాత్రలో ఎంఎల్ఎ నిమ్మల

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గంలో వైసిపి నాయకులకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం ఆయన మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్, టిడిపి, జనసేన నాయకులతో కలిసి పట్టణంలోని 27వ వార్డులో ఇంటింటి పాదయాత్ర నిర్వహించారు. తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ అధికారంలోకి వస్తే టిడిపి, జనసేన కూటమి అమలు చేసే పథకాలను వివరించారు. ఎన్నికలు రాబోతున్నాయని ఈ తరుణంలో వైసిపి నేతల కల్లబొల్లి మాటలు నమ్మొద్దని తెలిపారు. జగన్ ప్రభుత్వ నాలుగున్నర సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధి పనులూ చేయని వైసిపి నాయకులు రాబోయే కాలంలో చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వంలో 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాలను కనీసం మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. అసంపూర్తిగా ఉన్న ఎన్‌టిఆర్ కళాక్షేత్రం, చంద్రబాబు ఉద్యానవనం, అబ్దుల్ కలాం ఉద్యానవనం, గౌడ శెట్టిబలిజ సామాజిక భవనం వంటివి అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. టిడిపి ప్రభుత్వంలో అన్ని సౌకర్యాలతో సుందరవనంగా నిర్మితమైన అంబేద్కర్ సామాజిక భవనానికి కనీసం రంగులు వేయించలేకపోయారని విమర్శించారు. టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న అన్ని అభివృద్ధి పనులనూ పూర్తిచేసే బాధ్యత తనదేనని ఎంఎల్ఎ రామానాయుడు తెలిపారు. మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రాక్షస పాలనకు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. దళితులను దగా మోసం చేయడమే కాకుండా ఉన్న పథకాలను తీసేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ వీర వెంకటరమణ, కార్యదర్శి తోట.వెంకటేశ్వరరావు అధ్యక్షులు జోగి శివప్రసాద్, బూత్ కన్వీనర్ ముక్తబత్తుల దొరబాబు, వార్డు నాయకుడు నారాయణ, గుగ్గిలపు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు జివి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు, జనసేన నాయకులు బోనం నర్సయ్య, సిడగం సూరి, పినిశెట్టి శ్రీనివాస్ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై విచారణ చేపట్టాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

జిల్లా ఎస్‌పి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 18 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎస్‌పి స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫిర్యాదులను ఆయా స్టేషన్ల పరిధిలోకి పంపించి ఆయా పోలీస్ అధికారులు ఫిర్యాదులపై సత్వరమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్‌పి వి.భీమారావు, అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి అజిత

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

స్పందన అర్జీదారులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన చిరు ధాన్యాల అల్పాహారం, మజ్జిగను స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు కలెక్టరు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు చిరు ధాన్యాలతో చేసిన అల్పాహారం, మజ్జిగను అందించడం అభినందనీయమని, క్రమం తప్పకుండా ప్రతి సోమవారం ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ డాక్టర్ రామభద్రరాజును, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

రెడ్ క్రాస్ సభ్యత్వ కార్డులు అందజేత

జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ జీవితకాల సభ్యత్వ గుర్తింపు కార్డులను అధికారులకు జిల్లా కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా శాఖ ఏర్పడిన తరువాత వివిధ శాఖల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగిందని, రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా బంగారు పతకం అందుకోవడం అభినందనీయమన్నారు.

'స్పందన' ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్

ప్రజాశక్తి - నరసాపురం

స్పందన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని నరసాపురం ఆర్‌డిఒ అచ్యుత్‌అంబరీష్ అధికారులను ఆదేశించారు. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 27 ఫిర్యాదులు వచ్చాయని ఆర్‌డిఒ తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన ఆర్‌డిఒ వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న పివిఎల్

ఏలూరుపాడులో రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు

డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని ఏలూరుపాడు గ్రామంలో రూ.50 లక్షలతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మించనున్నామని వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు చెప్పారు. ఏలూరుపాడులో పలు అభివృద్ధి పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరుపాడు గ్రామాభివృద్ధికి ఇచ్చిన మాట ప్రకారం గడపగడపకూ మన ప్రభుత్వం ద్వారా సుమారు రూ.40 లక్షలతో నాలుగు సీసీ రోడ్లు, నాలుగు సీసీ డ్రైనేజీ, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా ఎస్‌సి పేటలో సుమారు రూ.10 లక్షలతో సీసీ డ్రైనేజీ మొత్తం రూ.50 లక్షలతో ఐదు సీసీ డ్రైనేజీలు, నాలుగు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపిపి పెన్మెత్స శిరీష విశ్వనారాయణ, సర్పంచి భూపతిరాజు బంగార్రాజు, ఎంపిటిసి సభ్యులు చిన్నపురెడ్డి రాంబాబు, వైసిపి గ్రామ అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ఎస్‌సి కాలనీల్లో శ్మశానవాటికల నిర్మాణానికి కృషి

ప్రజాశక్తి - ఆచంట

కొన్ని ఎస్‌సి కాలనీల్లో శ్మశానవాటికలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శ్మశానవాటికలు నిర్మించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఆచంట ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు చెప్పారు. సిఎం జగన్ పాలనలో ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆదరించి మళ్లీ గెలిపించాలని కోరారు. మండలంలోని వల్లూరు శివారు నీరుల్లిపాలెంలో రూ.78 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్, సీసీ రోడ్లు, వంతెనలు జెడ్‌పి చైర్‌పర్సన్ పద్మశ్రీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జెడ్‌పి చైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ ఏర్పాటుతో గ్రామ స్వరాజ్యానికి సిఎం జగన్ నాంది పలికారన్నారు.

ప్రతి రంగంలో ముందుంటున్న మహిళలు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని పూలపల్లి గ్రామ సచివాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.సత్యవేణి మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలోనూ ముందున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగం సత్యనారాయణ, గుమస్తా సూర్యనారాయణ, అంగన్వాడీ టీచర్ అడబాల కనకదుర్గ, ఏఎన్‌ఎం బి.సుజాత, మహిళా పోలీస్ వి.వరలక్ష్మి, ఎఎన్‌ఎం విజయశాంతి పాల్గొన్నారు.

ఓటర్లు ప్రలోభాలకు లొంగొద్దు

మొగల్తూరు : రానున్న ఎన్నికల్లో ఓటర్లు ఏ విధమైన ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎఆర్‌డి ఎస్‌పి ఎం. సత్యనారాయణ సూచించారు. మొగల్తూరులోని పాతకాలువ సెంటర్ ప్రాంతం నుంచి లాకు వరకు పోలీస్, సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది సోమవారం కవాతు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. ఈ కవాతులో సిఐఎస్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ జనరల్ సింగ్, అసిస్టెంట్ కమాండర్ రామరాజ్, సిఐ కె.గోవిందరాజు, ఎస్ఐలు కె.వెంకటరమణ, కె.గుర్రయ్య, పశ్చిమబెంగాల్ సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'జయహో బిసి' జయప్రదానికి పిలుపు

భీమవరం రూరల్ : గుంటూరు జిల్లాలో ఈ నెల ఐదో తేదీ మంగళవారం నిర్వహించే జయహో బిసి కార్యక్రమం విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేగేశ్న శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ నియోజకవర్గ బిసి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు గుంటూరు జిల్లా కాజా గ్రామం నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా నిర్వహించే జయహో బిసి రాష్ట్ర మహాసభలో బిసి డిక్లరేషన్ ప్రకటించనున్నారని తెలిపారు.

నేరాలు - ఘోరాలు

నగదు కాజేసిన నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - తణుకు

వృద్ధులకు మాయ మాటలు చెప్పి నగదు కాజేసిన కేసులో నిందితుడిని పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పట్టణ సిఐ ఎ.నాగరాజు వివరాలు వెల్లడించారు. కొవ్వూరు మండలం పసివేదల గ్రామానికి చెందిన షేక్ నాగూర్ మీరావల్లి అలియాస్ అలీ ఈ నెల ఒకటో తేదీన ముగ్గురు వృద్ధులను మాయమాటలు చెప్పి పెన్షన్ డబ్బులు రూ.తొమ్మిది వేలు కాజేశారు. ఈ కేసు నమోదు చేసిన పోలీసులు ఆదివారం నిందితుడిని అరెస్ట్ చేశారు. అతనిపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సుమారు 46 కేసులు ఉన్నట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణంలోని ఎల్‌ఆర్‌పేట రెండో వీధిలో అక్రమంగా నిల్వ ఉంచిన పది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు రీజనల్ విజిలెన్స్ ఎస్‌పి కరణం కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ రంజిత్‌కుమార్, ఎఒ పి.సురేష్, సిఎస్‌డిటి ఎవి.సత్యనారాయణ సిబ్బందితో కలిసి బియ్యం స్వాధీనం చేసుకున్నారు. యజమాని తాడికొండ వెంకటభుజంగరావుపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎస్ఐ తెలిపారు.

పోడూరు : మండలంలోని కవిటం గ్రామంలో పది క్వింటాల్ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని గ్రంధి కేశవ దుర్గ కనకంపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

6న ఎస్‌వికెపి కళాశాలలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - పెనుగొండ

ఎస్‌వికెపి డాక్టర్ కెఎస్.రాజు ఆర్ట్స్, సైన్స్ కళాశాల అటానమస్‌లో ఈ నెల ఆరో తేదీ బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని, దానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవివి.అప్పారావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్ మేళాలో చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభావంతులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. అత్యంత ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు ఐదు అంకెల జీతం కూడా ఇస్తున్నట్లు సంస్థవారు తెలిపారు. ప్రైమరీ స్కూల్ టీచర్లకు రూ.18 వేలు, హై స్కూల్ టీచర్లకు రూ.24 వేల వరకు జీతం ఇస్తారని తెలిపారు. ఎంఎస్‌సి, ఎం కామ్, ఎంఎ, ఎంబిఎ, ఎంసిఎ, బిఎస్‌సి, బిఇడి చేసినవారు సర్టిఫికెట్లతో ఆరో తేదీ బుధవారం ఉదయం కళాశాలకు హాజరు కావాలని తెలిపారు. ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ సిహెచ్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గణితం, ఇంగ్లీషు, బొటని, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, సోషల్ సబ్జెక్టుల్లో జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు.

ఆదరించండి... గెలిపించండి

ఎంఎల్‌ఎ మంతెన రామరాజు

ప్రజాశక్తి - పాలకోడేరు

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు కోరారు. జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజుతో కలిసి ఆయన మండలంలో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం కొండేపూడిలో ప్రారంభమైన యాత్ర 14 గ్రామాల మీదుగా సాగి రాత్రి కుముదవల్లిలో ముగిసింది. ఆయా గ్రామాల్లో టిడిపి జనసేన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించి తన గెలుపునకు సహకరించాలని ఎంఎల్‌ఎ రామరాజు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు కోటేశ్వరరాజు, సీనియర్ నాయకులు కామన రాంబాబు, గాదిరాజు సూర్యనారాయణరాజు, కమ్మిల రాంబాబు, శ్రీనివాసరాజు, డి.కృష్ణ, మాజీ ఎంపిపిలు పాలా చలపతి, రవల్లి వెంకటలక్ష్మి, జక్కంశెట్టి అశోక్, మాజీ ఎంపిటిసి సభ్యులు పెనుమత్స శివరామరాజు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - ఉండి

పేదోడి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. మండలంలోని యండగండిలో అర్హులైన 153 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇళ్ళ పట్టాలను సోమవారం ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ జగనన్న కాలనీలను ఏర్పాటు చేయడమే కాకుండా ఉచితంగా ఆ భూమిని లబ్ధిదారులు పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎంగా మళ్లీ జగన్ వస్తేనే మరింత సంక్షేమం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గోగులమండ చిన్నకృష్ణమూర్తి, వైస్ ఎంపిపి దత్తాల సుజాతరాణి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఎఎంసి ఛైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, నాయకులు రణస్థుల మహంకాళి, మధు వర్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆచంట : అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తుందని ఆచంట వేమవరం సర్పంచి జక్కంశెట్టి చంటి అన్నారు. ఆచంట వేమవరంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలు సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచంట వేమవరంలో జగనన్న ఇళ్ల పట్టాల కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలో జరిగిందన్నారు. అనంతరం జగన్ చిత్రపటానికి లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కొండేటి సురేష్‌బాబు, వివర్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అందే నాగ బసవన్న, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖరరావు, స్కూల్ ఛైర్మన్ ఎడ్ల రామకృష్ణ, ఆరిమిల్లి రామచంద్రరావు, ఏగుళ్ల సత్యనారాయణ, సదమల్ల తాతబ్బాయి, చదలవాడ సామిల్, గుత్తుల శ్రీను, సుబ్రహ్మణ్యం, రోషన్, నంబూరు సత్యనారాయణ, కొవ్వల సురేష్‌బాబు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు

ప్రజాశక్తి - కాళ్ల

బాల్య వివాహాలను ప్రోత్సహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రామ సర్పంచి బిళ్లకుర్తి ధనలక్ష్మి కోరారు. మండలంలోని సీసలి అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.సూర్యకుమారి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు, బాల్య వివాహలు చేయడం చట్టరీత్యా నేరమని వివరించారు. ఈ నెల 8వ తేదీన జరిగే మహిళా దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం మేరీ, అంగన్వాడీ టీచర్లు రమా, ఆశ పాల్గొన్నారు.

'స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తా'

ప్రజాశక్తి - నరసాపురం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేస్తానని కంచన రమేష్‌నాయుడు అన్నారు. సోమవారం స్థానిక పంజా సెంటర్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకి సేవ చేయాలనే ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిపారు. తన తండ్రి గతంలో బిజెపి పట్టణ అధ్యక్షుడిగా పని చేశారని చెప్పారు. తాను కూడా గతంలో టిడిపిలో పని చేశానని తెలిపారు. గడిచిన పదేళ్లలో కాంచన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎంతో మందికి సహాయ సహకారాలు అందించానన్నారు. తనకు నియోజకవర్గ పరిధిలో ఎంతో మంది బంధు, మిత్రులు ఉన్నారన్నారు. అన్ని సామాజిక తరగతుల మద్దతు కూడా ఉందన్నారు. పట్టణ సమస్యలపై అవగాహన ఉందని, తప్పనిసరిగా ప్రజాసమస్యలపై పోరాడతానన్నారు. గంజాయి నిర్మూలనకు, అధిక వడ్డీలు వసూలు చేసే వ్యాపారాలపై త్వరలో పోరాడతానన్నారు. వీరిపై సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

లయన్ వెంకటరామరాజు సేవలు స్ఫూర్తిదాయకం

తాడేపల్లిగూడెం : లయన్ పెన్మత్స వెంకట రామరాజు సేవలు స్ఫూర్తిదాయకమని డైమండ్స్ లయన్స్ క్లబ్ ట్రెజరర్ లయన్ కొప్పెళ్ల సత్యనారాయణ రాజు అన్నారు. లయన్ వెంకట రామరాజు పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లిగూడెం భవిత కేంద్రంలో అంతర్జాతీయ లయన్స్ విద్యాసంకల్పం పేరుతో విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరి అందించారు. లయన్ లంకా శ్రీనివాస్ విద్యార్థులకు స్నాక్స్ అందించారు. అనంతరం పడాల జీవన సంధ్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు వెంకట రామరాజు స్వయంగా భోజనం అందించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ తమ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులు, చిన్నారుల ఆకలి తీర్చి వారికి మానసిక ధైర్యం, భరోసా ఇవ్వడంలో డైమండ్స్ లయన్స్ క్లబ్ సభ్యులు ఆదర్శంగా ఉంటారన్నారు. భవిత కేంద్రం సిబ్బంది వెంకట రామరాజును శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కొప్పెళ్ల సాయిసత్యనారాయణరాజు, కుందుం వెంకటేశ్వరరావు, యర్రా ఆంజనేయస్వామి, బాల ఈశ్వరయ్య కుమారి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై దృష్టి సారించాలి

కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి - భీమవరం

సార్వత్రిక ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్‌పి అజిత వేజెండ్ల సంయుక్తంగా జిల్లాలోని నియోజకవర్గస్థాయి అధికారులతో పోలీస్ స్టేషన్లు, ప్రాంతాలపై సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్నివిధాలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,461 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో ఇప్పటికే గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల ప్రాంతాలను ముందుగా క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలన్నారు. ఎస్‌పి అజిత వేజెండ్ల మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రత్యేక ఫోర్స్‌లను వినియోగించినట్లు, ఇప్పటి నివేదికల ప్రకారం అదనంగా ఫోర్స్‌లను కోరినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బి.శివన్నారాయణరెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్‌పి వి.భీమారావు, తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కె.చెన్నయ్య, తణుకు పురపాలక సంఘం కమిషనర్ బి.వెంకటరమణ, తణుకు తహశీల్దారు బిఎం.ముక్తేశ్వరరావు, పోలీసు అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ సిహెచ్.దుర్గాప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ఎం.సన్యాసిరావు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రంలో స్క్వాడ్ తనిఖీలు

నరసాపురం : విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - ఉండి

యండగండి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సోమవారం సిట్టింగ్ స్క్వాడ్ తనిఖీ చేసినట్లు ప్రిన్సిపల్ పెద్దిరాజు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ జనరల్ పరీక్షలో 173 మంది విద్యార్థులకు 166 మంది హాజరవ్వగా ఏడుగురు గైర్హాజరయ్యారని తెలిపారు. 19 మంది ఒకేషనల్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో హాజరయ్యారని ప్రిన్సిపల్ పెద్దిరాజు తెలిపారు. తమ కళాశాలలో ఎటువంటి కాపీలకు తావు లేకుండా ఇన్విజిలేటర్లు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని, విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నరసాపురం : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష సోమవారం జరిగింది. నరసాపురంలోని ఆదిత్య, శ్రీవైఎన్ డైమండ్ జూబ్లీ, శ్రీ సూర్య, ఉమెన్స్, గౌతమి, భాస్కరా కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉండడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. మాస్ కాపీయింగ్‌కి ఆస్కారం లేకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బిజిబిఎస్ ఉమెన్స్ కళాశాలలో 298 విద్యార్థులకు 282 మంది హాజరవ్వగా 16 మంది గైర్హాజరయ్యారు.

పడాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

తాడేపల్లిగూడెం : శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకంలో భాగంగా కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నోలాజికల్ యూనివర్శిటీ వారి సౌజన్యంతో మండలంలోని పడాల గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబి రాన్ని సోమవారం ప్రారంభించారు. మొదటిరోజు క్యాంపును కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ సల్మాన్ బాషా, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ పడాల గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేవిధంగా కళాశాల వాలంటీర్లు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి నిరుద్యోగ, నిరక్షరాస్యత గల గ్రామ యువత వివరాలను సేకరించారు. అనంతరం బూత్ లెవెల్ ఆఫీసర్లు ఎం.రాము, పి.చిరంజీవి సహకారంతో గ్రామ ప్రజలకు ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. ప్రత్యేక సేవా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను పడాల ప్రత్యేకాధికారి ఎం.వెంకటేష్, శశి ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాల కృష్ణ, వైస్ ఛైర్మన్ మేకా నరేంద్రకృష్ణ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్ అభినందించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం

సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం పెద్దఎత్తున నిధులు ఖర్చు పెట్టామని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని చిట్టవరంలో రూ.36.60 లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించే సురక్షిత తాగునీటి సరఫరా పైపులైను పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.43 లక్షలతో నిర్మించిన పలు సిమెంటు రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలను పూర్తి చేసుకున్నామన్నారు. గ్రామంలో రూ.43 లక్షలతో నిర్మించిన వివిధ సిమెంట్ రోడ్లను, రూ.37 లక్షలతో సురక్షిత తాగునీటి పైపులైను విస్తరణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. గ్రామంలోని ఇంటర్నల్ రోడ్లు, లింక్ రోడ్లు పూర్తి చేశామన్నారు. నరసాపురం ప్రధాన రహదారి నుంచి గొంది వరకు ఆర్‌అండ్‌బి రోడ్డు పూర్తి చేసినట్లు తెలిపారు. హౌసింగ్ లేఅవుట్స్ పనులు పూర్తయ్యాయన్నారు. చిట్టవరంలో ప్రధానంగా తాగునీటి సమస్యను అధిగమించేందుకు గతేడాది రూ.80 లక్షల జలజీవన్ మిషన్ నిధులు మంజూరు చేసుకుని ఆరు నివాస ప్రాంతాల్లో పైపులైన్లకు ఖర్చు పెట్టామన్నారు. మిగిలి ఉన్న రెండు ఆవాసాలకు పైపులైన్లు మోటార్లకు సంబంధించి సోమవారం శంకుస్థాపన చేసి రూ.రూ.37 లక్షలతో పనులు పూర్తి చేసి గ్రామాల్లోని శివారు ప్రాంతంలో ఉన్న ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామన్నారు. రూ.1.30 లక్షలతో డ్రెయినేజీ పనులు పూర్తి చేసుకున్నామన్నారు. అనంతరం అర్హులకు రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు బి.రాధాకృష్ణ, ఎంపిపి సోనీ, గ్రామ సర్పంచి దాడి లక్ష్మణరావు, ఎంపిటిసి సభ్యులు నక్క లక్ష్మీనారాయణ, పిఎసి డైరెక్టర్ చల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

బడుగు, బలహీనులకు అండగా ఉంటాం

తణుకు రూరల్ : బడుగు బలహీన తరగతులకు అండగా ఉంటామని తణుకు మాజీ ఎంఎల్‌ఎ, టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మండలంలోని కోనాలలో రేపటి కోసం పాదయాత్ర ఆయన సోమవారం ప్రారంభిం చారు. అంబేద్కర్, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముద్దాపురం, దువ్వ గ్రామంలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తానని చెప్పారు. పల్లె నిద్రలో భాగంగా దువ్వలోనే ఆయన బస చేశారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట : గ్రంధి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం పట్టణాన్ని కార్పొరేషన్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే రూ.వంద కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామని, మరిన్ని అభివృద్ధి పనులకు టెండర్ ప్రక్రియ జరిగిందని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నా రు. పట్టణంలో రూ.3.25 కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన సోమవారం ప్రారంభిం చారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కోరుకున్నచోట, వారికి అవసరమైన చోట సీసీ రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థలను మరింత మెరుగుపరుస్తు న్నామన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో ఐదేళ్లుగా అనేక అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. పట్టణంలో మేజర్ రోడ్లతో పాటు లింకు రోడ్లను కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చేశామని తెలి పారు.

లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇళ్లపట్టాలు

పట్టణంలోని ఆరో వార్డు గాదిరాజు వారి వీధిలో పేదలకు పంపిణీ చేసిన స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పట్టాలను ఎంఎల్‌ఎ గ్రంధి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను సిఎం జగన్ పంపిణీ చేశారన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన గృహాలు నిర్మించుకోవాలని చెప్పారు. అనంతరం రెండో వార్డులో వైసిపి జెండాను ఆవిష్కరించారు.

నేటి నుంచి మహాశివరాత్రి మహోత్సవాలు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ నెల ఐదో తేదీ మంగళవారం నుంచి పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఛైర్మన్ కోరాడ శ్రీనివాస్, ఇఒ యాళ్ల సూర్యనారాయణ తెలిపారు. ఐదో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొమ్మిదో తేదీన స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రకటన

వనచర్ల వెంకటేశ్వరరావు, S/o. భాస్కరరావు, 57 సం॥లు, జెట్టిపాలెం గ్రామము, మొగల్తూరు మండలం, ప॥గో॥జిల్లాలో నివసిస్తున్న నేను తెలియజేయునది ఏమనగా,

ది. 23-1-1984న నేను నా సోదరులు అయిన **వనచర్ల భానుప్రసాద్ మరియు చంద్రశేఖర్** లు జాయింటుగా **R.S. No. 1279-3A,** రామన్నపాలెం గ్రామములో **Ac. 4-36 cts** భూమిని **క్రయ దస్తావేజు నెం. 107/1984** ద్వారా క్రయము పొందియున్నాము. అనంతరము మాలో ఒకరయిన మా సోదరుడు చంద్రశేఖర్ **ది. 2-2-2006న మరణించినారు.** వారికి విజయశ్రీ అను భార్యను మెహర్ చైతన్య అను వారలు కుటుంబ సభ్యులయి ఉన్నారు.

తదుపరి మేము జాయింటుగా కొన్న ఆస్తిని మరియు ఉమ్మడి ద్రవ్యంను **ది. 27-12-2017, Regd. Partition Deed No. 2375/2017** ద్వారా పంచుకొని యున్నాము. మా సోదరుడయిన దివంగత చంద్రశేఖర్‌కు భార్య, కుమారులు తప్ప మరెవరూ లేరు. కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రము లేనందు వలన ఈ ప్రకటన ద్వారా ధృవీకరించుచున్నాము.

27-12-2017న జరిగిన పంపకంలో నాకు య. 1.28 భూమి వచ్చినది. దరిమిలా ఆ భూమిని ఇంద్ల స్థలములుగా మార్చి అందు 242 చ॥గ॥ నా భార్య అయిన అరుణకుమారికి 9-1-2020న Settlement ద్వారా **Regd. No. 81/2020** దఖలు పరచియున్నాను.

శ్రీమతి అరుణకుమారి లోను నిమిత్తం Finance కంపెనీ వారిని సంప్రదించగా ఈ ప్రకటన కోరిన మీదట ఇచ్చుచున్నాను.

వనచర్ల వెంకటేశ్వరరావు
S/o. భాస్కరరావు
జెట్టిపాలెం గ్రామం, మొగల్తూరు మండలం
పశ్చిమగోదావరి జిల్లా

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 304-306/ GGMP-General & General/2023-24, Dated. 04-03-2024.

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Providing Ground Levelling and Providing CC Roads at various places in Municipal Corporation, Eluru"** Total No. of works is **3** with an amount of Rs. **27.84** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 06-03-2024. Last date of receipt of tenders is 11-03-2024. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU

KANAKADURGA FINAN CE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : -1st ఫ్లోర్, జెడ్‌ల్యాబ్స్ ఎదురు, ఆర్ఆర్‌పేట, ఏలూరు.
- ఏలూరురోడ్డు, లక్ష్మీథియేటర్ ఎదురు, జంగారెడ్డి గూడెం.
-1st ఫ్లోర్, సుబ్బారావుపేట,కమల హాస్పిటల్ ఎదురు, తాడేపల్లిగూడెం
-1st ఫ్లోర్, వెంకట్రమ్‌ప్లాజా, కప్పల వెంకన్న సెంటర్, వేల్పూరు రోడ్డు, తణుకు.
-1st ఫ్లోర్, కన్యకాపరమేశ్వరి రోడ్డు, వాసవి కన్యక పరమేశ్వరి గుడి పక్కన, కొయ్యలగూడెం.
-1st ఫ్లోర్, బస్టాండ్ ఎదురు, దేవరపల్లి
- గ్రౌండ్‌ఫ్లోర్,అక్షరానంద స్కూల్ ఎదురు, ధర్మాజీగూడెం-534462, ఏలూరు జిల్లా.
- 16-225, ఫస్ట్‌ఫ్లోర్, పాతబస్టాండ్ దగ్గర, జిబిమాల్ సూపర్ మార్కెట్, మెయిన్‌రోడ్డు, చింతలపూడి. ఫోన్ :9492934845
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-03-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 2,250.0 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
ELURU AREA CELL NO- 80088 12798

ఒరిజినల్ దస్తావేజు పోయినది

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, బొద్దనపల్లి గ్రామానికి చెందిన బాయన రంగా కృష్ణబాబు గారి భార్య బాయన వనజకు చెందిన ఆగిరిపల్లి మండలం, బొద్దనపల్లి గ్రామంలో గల ఆర్.యస్. నెం. 409/4రు దాఖలా య. 1.50 సెంట్లు వ్యవసాయ భూమికి చెందిన ఒరిజినల్ దస్తావేజు (5911/2011) పోయినది. ఆచూకీ తెలిసినవారు ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చగలరు.

బాయన వనజ
(భర్త) రంగా కృష్ణబాబు
బొద్దనపల్లి గ్రామం,
ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా,
సెల్: 79817 77818

ప్రకటన

మహారాజశ్రీ తణుకు 1st అడిషనలు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

O.S. No. 614/2022

Between:

వాది: పులవర్తి రామ సూర్యనారాయణమూర్తి

AND

ప్రతివాది: కవురు సుధాకర్,
S/o. సత్యన్నారాయణ,
డో.నెం. 22-71, ప్రకాశం వీధి,
వేల్పూరు, తణుకు JCJ.

పై నెంబరు దావా నందు ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా సమను అమలు నిమిత్తము **ది. 05-3-2024** సం॥రం తేదీనకు కోర్టు వారు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

//By Order//
కె.ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్
వాది తరుపు అడ్వకేట్
తణుకు సెల్: 9848142784

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ పశ్చిమగోదావరి, ఏలూరు వారి కోర్టులో

E.P. No. 28/2018 in O.S. No. 107/2016

Between:

Savalam Srinivasa Rao ...*Petitioner/ DHr*

AND

Kolla Rambabu ...*Respondent/ JDr*

పై నంబరు గ్రంథంలో డిక్రీ బాకీ రాబట్టుకునే నిమిత్తం జె.డి.ఆర్. Mr. Kolla Rambabu గారి ఈక్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. **ది. 19-03-2024న ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఎవరైననూ వేలం పాటలో పాల్గొని స్థిరాస్తిని వేలంలో పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరములు

W.G.Dist., Chintalapudi Sub-Registry, Chintalapudi Mandal, Venkatapuram Village, on extent of Ac. 0-98 cents of land in R.S. No. 75/4 and 76/3 which is within the following boundaries.
EAST: land of Kolla Venkayya.
SOUTH: Land of Dangeti Sarada.
WEST: Land Gogunta Satyanarayana, Gogunta Venkanna etc.,
NORTH: Panta Kaluva
DHR Value: Rs. 8,00,000/-
Ameena Value: Rs. 12,00,000/-

KAMATAM SUBBA RAO (BALA)
GANDIKOTA SITARAMA RAJU
Advocates, Eluru
Cell: 9848143317, 9063899824

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 53/2023 in O.S. 239/18

బిట్వీన్:
శీరం నాగేంద్రరావు -డి. హెచ్. ఆర్.
Vs
దేవబత్తుల పెద్దింట్లు వగైరాలు -జె. డి. ఆర్‌లు

4th JDR Address: Peelluri Mariyamma, W/o. Bhaskara Rao, aged 49 years, House wife, D.No. 1-39, 1st Ward, Ganapavaram, Ganapavaram Mandal.

5th JDR Address: Dasari Vijaya, W/o. Yohan, aged 44 years, House wife, D.No. 1-39, 1st Ward, Ganapavaram, Ganapavaram Mandal.

6th JDR Address: Martha Jaya, W/o. Venkataratnam, aged 42 years, House wife, D.No. 1-39, 1st Ward, Ganapavaram, Ganapavaram Mandal.

7th JDR Address: Musala Dayamani, W/o. Yakobu, aged 40 years, House wife, D.No. 1-39, 1st Ward, Ganapavaram, Ganapavaram Mandal.

9th JDR Address: Ballarapu Janshi Rani, W/o. not known, aged 36 years, House wife, D.No. 1-39, 1st Ward, Ganapavaram, Ganapavaram Mandal.

పై నంబరు E.P. నందు పైన ఉదహరించిన 4 to 7 మరియు 9 జె.డి.ఆర్‌లు కోర్టు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచుండగా శ్రీ కోర్టు వారు వారికి సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా నోటీసులు అమలు జరుపుటకు ఉత్తర్వులు యిచ్చినారు. కావున పై నంబరు జె.డి.ఆర్‌లు **ది. 13-3-2024న ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు నందు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరు అయ్యి వారి ఆక్షేపణలు తెలియజేసుకొన గలరు. లేనియెడల వారి పరోక్షంన తీర్పు గావింతురని యిందుమూలంగా తెలియజేయడమైనది.

డి. హెచ్. ఆర్. తరుపు న్యాయవాది
G.K.DURGA DEVI
Advocate, Tadepalligudem
Cell: 9985592776